తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 వెల: 3 సంపుటి:3 సంచిక: 152

మంగళవారం 04, నవంబర్ 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## మరో ఆరు నెలలు కాల్పుల విరమణ

**- మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ లేఖ**



హైదరాబాద్, (అక్షరగళం): తెలంగాణలో కాల్పుల విరమణను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో స్పష్టం చేశారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ అధికారిక లేఖ విడుదలైంది. ప్రజల అభీష్టం మేరకు మరో ఆరు నెలల పాటు ఈ విరమణను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో తమ వైపు నుంచి సంపూర్ణంగా శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉన్నామని, భవిష్యత్తులోనూ ఇదేపంథాను అనుసరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో వ్యవహరించిన విధం గానే సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో నెలకొన్న శాంతి వాతావరణానికి భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# ప్రాణాలు తీసిన యమ'కింకర' లారీటిప్పరు!

- ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ టిప్పరు
- బస్సును కప్పేసిన కంకర
- 19 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు
- కంకరలో కూరుకుపోయిన ప్రయాణీకులు
- ఘటనా స్థలిలో చెల్లాచెదురుగా మృతదేహాలు
- బంధువుల రోదనలతో మార్చురీ వద్ద విషాదం
- ప్రజాప్రతినిధులను వెళ్లగొట్టిన స్థానిక ప్రజలు
- మృతుల కుటుంబాలకు 5 లక్షలు, క్షతగాత్రులకు 2 లక్షల సాయం



చేవెళ్ల, (అక్షర గళం): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కంకర లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై పడటంతో చాలామంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.పటాన్‌చెరులోని క్రషర్ మిల్లు నుంచి కంకర లోడుతో వికారాబాద్‌కు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. టిప్పర్ డ్రైవర్ రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో.. వాహనంపై నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టినట్లు, టిప్పర్ డ్రైవర్‌ను మహారాష్ట్రకు చెందిన ఆకాశ్ కాంబ్లేగా గుర్తించారు.

ఈ దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తు న్నట్టు పేర్కొన్నారు. టిప్పర్ రాంగ్‌రూట్‌లో రావడం వల్లే ప్రమాదం జరిగినట్టు స్పష్టం చేశారు. రహదారిపై ఉన్న ఓ గుంతను తప్పించే ప్రయత్నంలో టిప్పర్ లారీ అదుపుతప్పి రాంగ్ రూట్‌లో వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టినట్లు నిర్ధారించారు.

మిగతా.. 2లో

### టిప్పర్ వేగమే కొంప ముంచింది

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ తప్పిదం లేదు
- ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఆర్టీసి



హైదరాబాద్,నవంబరు3 (అక్షరగళం): చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటనపై ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలిందని చెప్పింది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్ డ్రైవర్

మిగతా.. 2లో




### ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



న్యూఢిల్లీ: రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్టు పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భాంతి



హైదరాబాద్, (అక్షరగళం): చేవెళ్ల మండలంలో జరిగిన బస్సు ప్రమాదం తనను కలిచి వేసిందని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన చోట దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తరుపున తగిన పరిహారంతో పాటు.. సాయం అందించే అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినపుడు ఆర్టీసీ తరఫున అందించే ఇన్సురెన్సు తో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చే చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు.

### ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి!

రంగారెడ్డి, (అక్షరగళం): రంగారెడ్డి జిల్లాలో సంభవించిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళు



నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్ లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. ఈ తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది.

### చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేటీఆర్ దిగ్భాంతి

హైదరాబాద్, (అక్షరగళం): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 17 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయ పడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



### చేవెళ్ళే బస్సు బాధితులను పరామర్శించిన మంత్రి ప్రభాకర్

**- పరిహారం ప్రకటన**

హైదరాబాద్, (అక్షరగళం): చేవెళ్ళే బస్సు బాధితులను మంత్రి పొన్నాం ప్రభాకర్ పరామర్శించారు. మృతులకు ప్రభుత్వం నుండి 5 లక్షలు ం ఆర్టీసీ నుండి 2 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు ప్రభుత్వం 2 లక్షల పరిహారం మంజూరు చేయనున్నట్టు



ప్రకటన చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాద దుర్ఘటనలో చనిపోయిన మృతదేహాలకు చేవెళ్ళే ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహణపై అధికారులతో మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఆర్టీసీ, పోలీస్, వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ సమన్వయం చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు



- హరీష్‌రావు చిల్లర మాటలు మానుకోవాలి
- కేసీఆర్ పదేళ్లలో 1 లక్షా 86 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు
- అందులో 1 లక్షా 5 వేల కోట్లు కాళేశ్వరం కోసమే
- కృష్ణాలో మన వాటా మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రా తరలించుకు పోతోంది.
- 299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ సంతకం పెట్టి వచ్చారు
- ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేస్తాం.
- మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్,నవంబర్ 3(అక్షరగళం): 30 టీఎంసీల తరలింపు,3లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983 లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైంది. ఉమ్మడి రాష్ట్రంలో2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారు.

మిగతా.. 2లో

## టీడీపీ కార్యకర్తలు సానుభూతి చూపిస్తున్నారు

- ఫ్రీ బస్సు ఎక్కి రోజు షాపింగ్‌లు చేస్తున్నారు
- ఎమ్మెల్సీలో మేము గెలిచాం. అప్పుడు కూడా బీఆర్ఎస్ మాకు సపోర్ట్ చేసిందా?
- అజారుద్దీన్ ఓడిపోయినప్పుడు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు?
- వచ్చే ఎన్నికల్లో బీసీ సీఎం, పీఎం అని డిక్లేర్ చేసే దమ్ము కాంగ్రెస్ ఉందా!?
- సర్వే చేసినవాళ్లు బెడ్ రూమ్‌లో చేశారా? బాత్ రూంలో చేశారా?
- జాగృతి కుటుంబ సమస్య
- తెలంగాణ సమస్య కాదు.. డాడీ -డాటర్ సమస్య
- చిరంజీవి మోడీ అభిమాని
- మీడియాతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్,నవంబర్ 3(అక్షరగళం): జూబ్లీహిల్స్‌లో కింగ్ అవుతున్నాం. అవతలి వాళ్ళు విమర్శిస్తారు కానీ మెచ్చుకుంటారా?



టీడీపీలోఉన్న కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థికి సానుభూతి చూపిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోటీ ఉంది. సర్వే చేసినవాళ్లు.. బెడ్ రూమ్‌లో చేశారా? బాత్ రూంలో చేశారా? అందరూ గెలుస్తాం అనే చెప్తాం. రాజకీయ పార్టీలు విమర్శలు చేసేటప్పుడు పరిమితి ఉండాలి. జూబ్లీహిల్స్‌కి,

మిగతా.. 2లో

## భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

- వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
- ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

న్యూఢిల్లీ,నవంబరు3 (అక్షరగళం): ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు.

మిగతా.. 2లో





## కాళేశ్వరం కమీషన్‌తో బీఆర్ఎస్ కుట్ర!



- కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూలదోయడానికి పన్నాగాలు
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కాళేశ్వరం అవినీతి సొమ్ము
- 500 రోజుల్లో ఎలా కూలుస్తారో చూస్తా...
- మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (అక్షరగళం): కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి చేసి సంపాదించిన లక్ష కోట్లను బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రాజకీయాల్లో అడ్డదారిన ఉపయోగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,

మిగతా.. 2లో

తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం




# తెలంగాణ రౌండప్

## ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (అక్షర గళ):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఆరు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ 3, శానిటేషన్ 1, టౌన్ ప్లానింగ్ 2 ఫిర్యాదులు అందాయని తెలిపారు.




## బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే నారాయణరెడ్డి దిగ్భ్రాంతి



**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర సోమవారం ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

**- తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## '47 ఏళ్లకు కల సాకారమైంది'


**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి మహిళల వరల్డ్ కప్ ను కైవసం చేసుకున్న భారత మహిళా జట్టుపై ఆదివారం రాత్రి ఆమనగల్లు పట్టణ యువకులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచాలు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు



తెలుపుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మహిళ ప్రపంచ కప్ టోర్నీలో భారత్ అద్భుత విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారత్ క్రీడాకారుల ప్రతిభ గర్వకారణమని, మ్యాచ్ పై సంపూర్ణ ఆధిపత్యం, టీం వర్క్ తో అద్భుత విజయం సాధించిందన్నారు. భారత మహిళల క్రికెట్లో ఒక సానుకూల ధోరణికి నాంది పలికిందన్నారు. 47 ఏళ్ల తర్వాత ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ జట్టు వరల్డ్ కప్ గెలవడం దేశానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో పాతకోట శ్రీశైలం, ఉప్పల నర్సింహా, టిల్లు యాదవ్, అప్పి, బంటి యాదవ్, ఉమేష్, ఫిద్దు, రమేష్ తదితరులు ఉన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన నేతలు


**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం హైదరాబాద్ లోని కోకాపేటలో ఆయన నివాసంలో మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్, ఓయు జేఏసీ నాయకులు రాజు నాయక్, మాజీ




సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ కలిసి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ముబారక్ అజార్ భాయ్

**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** రాష్ట్ర మంత్రిగా ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసిన భారత క్రికెటర్ మాజీ కెప్టెన్, ఎమ్మెల్సీ అజారుద్దీన్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజన్ రెడ్డి సోమవారం ముబారక్ అజార్ భాయ్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.







## జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా యూసఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి లోని 259 నుంచి 224, 225, 225 గల ప్రతి బూతు సంబంధించిన కాలనీలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఆమనగల్లు, కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా ఇంకా ఎన్నో మంచి పనులు జరుగుతాయి అని ప్రచారం చేస్తూ నవీన్ యాదవ్ మన ఇంటి మనిషికి, మనం అందరం కలిసి అతనికి మద్దతి తెలుపుతు, చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, మోత్య నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్గుర్రం కేశవులు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి, శ్రీరాములు, అడ్వకేట్ గణేష్, క్యామ రాజేష్, షాబుద్దీన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, మహేందర్ గౌడ్, పర్వతాలు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, శ్రీను నాయక్, గాజుల రమేష్, శేఖర్ గౌడ్, విజయ్ రాథోడ్, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, హరిలాల్, ఇమ్రాన్ బాబా, పులికంటి మైసయ్య, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, బద్ది వెంకటేష్, రాజ్య నాయక్, పత్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలి

### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా , నవంబర్ 03, (అక్షర గళం):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (105) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న




చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కలిసిన రైతులు

- గల్లీ నుంచి ఢిల్లీ వరకు 765 కేవీ బీదర్ - మహేశ్వరం బాధిత రైతులు
- రైతులకు న్యాయం చేయాలని మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**ఆమనగల్లు, నవంబర్ 03 (అక్షర గళం):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన 765కెవి బీదర్ - మహేశ్వరం పవర్ గ్రిడ్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని శ్రమశక్తి భవన్, న్యూఢిల్లీలో భారతదేశ విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు 765కెవి బీదర్– మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల వలన రైతులకు జరుగుతున్న నష్టాన్ని,అన్యాయాన్ని గురించి కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు. 765కెవి బీదర్ - మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు యొక్క వివరాలను రైతుల ద్వారా సేకరించిన కేంద్ర మంత్రి సంబంధిత పవర్ గ్రిడ్



కార్పొరేషన్ అధికారులతో సమీక్షించి రైతులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పిప్పల వెంకటేష్, కడారి రామకృష్ణ, గూడూరు పెంటారెడ్డి, గూద పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి..

- వ్యాపారరంగానికి కొత్తగూడెం కేంద్రంగా మారుతోంది..
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని 'విద్యానగర్'లో ఇంధన 'ఫిల్లింగ్ స్టేషన్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే ..

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3 (అక్షర గళం):** వినియోగదారులకు మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమవుతుందని, వ్యాపారులు ఆ దిశగా సేవలందించి వినియోగదారులను పెంచుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జేపీ గోయల్ ఫిల్లింగ్ స్టేషన్, హెచ్ పి బంకును సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, చుంచుపల్లి, పాల్వంచ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడానికి



అనుకూలమైన పట్టణాలని, ఇప్పటికే పెద్ద వ్యాపార సంస్థలు స్థాపించబడ్డాయని, మరిన్ని సంస్థలు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బ్యాంకు ఏర్పాటుచేసిన నిర్వాహకులు మహావీర్ అగ్రవాల్, మనీష్ కుమార్ అగ్రవాల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజనల్ పోలిసు అధికారు రహమాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్‌ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలి

**వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



**జూబ్లీహిల్స్, నవంబర్ 03, (అక్షర గళం):** బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్‌ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో ఎర్రగడ్డ డివిజన్ లోని ప్రేమ్ నగర్ 379, 380 బూత్ లలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, పల్లపు బాబు, రవీందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఆర్ రెడ్డి చికెన్ సెంటర్ ప్రారంభం

**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (అక్షర గళం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీఆర్ రెడ్డి చికెన్ సెంటర్



ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, వార్డు ప్రెసిడెంట్ లక్ష్మణ్, నాయకులు శ్రీశైలం యాదవ్, ప్రశాంత్, అరుణ్, స్థానికులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**డిప్యూటీ కమీషనర్ డి.శశి రేఖ**

**హైదరాబాద్, నవంబర్ 03, (అక్షర గళం):** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని డిప్యూటీ కమీషనర్ డి. శశి రేఖ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో రెవెన్యూ విభాగం అధికారులు







మని కరణ్,టీపీఎస్ రమేష్, ఎఎంఓహెచ్ డాక్టర్ కె.ఎస్.రవి, ఇంజనీరింగ్ విభాగం సమీర, ఇంజనీరంగ్ విభాగం శ్రీదేవి, ఎంటామాలజీ విభాగం ఆర్.చిన్న, యుబీడి విభాగవ సమీర, ఎలక్ట్రీకల్ విభాగం లక్ష్మి ప్రియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ఈ కార్యక్రమం లో వచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్ -05, ఇంజనీరింగ్ -7, యుబీడి -1 మొత్తం 13 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికుల పీఫ్ వివరాలు తెలపాలి

**-ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (అక్షర గళం) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల , ఉద్యోగాల పిఎఫ్ లో జమాయినా వాటి వివరాలు తెలపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో




వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మాట్లాడుతూ గ్రామపంచాయితీగా ఉన్నపుడు పిఎఫ్ పాసుబుక్లు ఇచ్చే వారు అందులో అని వివరాలు ఉండేవన్నారు. ఇప్పుడు ఆన్లైన్ అయినా తరువాత కార్మికులకు పిఎఫ్ సంబందించిన ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు. అని గుర్తు చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకి పిఎఫ్ వివరాలు నోటిస్ బోర్డు పై పెట్టాలని తద్వారా కార్మికులకు పిఎఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయి అని వారు సూచించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## చెదురుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని వినతిపత్రం అందజేత

**వెల్దండ, నవంబర్ 03 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ చెదురుపల్లి గ్రామానికి చెందిన గ్రామ యువ నాయకులు తహసిల్దార్ కార్తీక్ కుమార్ వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు లకు వినతి పత్రం అందజేశారు పోలే అశోక్ గజ్జ శ్రీరాములు మెరుగు పర్వతాలు శివ పాల లక్ష్మణ్ కొమ్మ గోని శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల సందర్శనతో కార్యసిద్ధి లభిస్తుంది

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (అక్షర గళం):** ఆలయాల సందర్శనతో కార్యసిద్ధి లభిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట గ్రామంలోని శ్రీ గణేశ, సుబ్రహ్మణ్య సహిత మరకత ఉమా రామలింగేశ్వర దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఉమా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు.

నీటితో అభిషేకం నిర్వహించినంత మాత్రాననే వరాలనిచ్చే దైవం ఉమా రామలింగేశ్వర స్వామి అని స్వామివారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్**

**వెల్దండ నవంబర్ 03 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ప్రారంభించారు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట పండించిన రైతుకు మద్దతు ధర చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు ఆరుగాలం పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన కేంద్రాలలో రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు రైతులు ఎవరు కూడా దళారుల మాటలు నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ నాగుల్ నాయక్ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ వెల్దండ మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి శ్రీను శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రమాదం యాదృచ్ఛికం మాత్రమే

**రోడ్లు బాగా లేకపోవడం కానేకాదు**

**ఎంపి మల్లు రవి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,నవంబరు3 (అక్షర గళం):** చేవెళ్ల బస్సు యాక్సిడెంట్‌పై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగోలేకపోవడం వల్లనో.. కాంగ్రెస్ పనిచేయకపోవడం వల్లనో యాక్సిడెంట్ జరగదని తెలిపారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని ప్రభుత్వం పనిచేయకపోవడం వల్ల ఈ యాక్సిడెంట్ జరిగిందని అంటున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు ఎంతో బాగుంది.. అయినా ఓఆర్ఆర్ మీద ఎన్ని యాక్సిడెంట్లు జరిగాయని ప్రశ్నించారు. రోడ్డు మంచిగుందా.. మంచిగ లేదా అని దాని వల్ల యాక్సిడెంట్లు జరగవని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాక్సిడెంట్లు జరిగి చాలామంది చనిపోయారు.. మా ప్రభుత్వంలోనూ చనిపోయారని అన్నారు. దీన్ని





చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్‌పై యాక్సిడెంట్లు జరిగి చనిపోలేదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మల్లు రవి మాట్లాడుతూ.. చేవెళ్లలో బస్సు యాక్సిడెంట్ జరిగి 19 మంది మరణించడం దురదృష్టకరమని మల్లు రవి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్లు బాగోలేకపోవడం వల్ల, కాంగ్రెస్ సమర్థించడం లేదని.. జరగకుండా ఉండాలని అనుకుంటానని వివరించారు. కానీ ఈ చావులను రాజకీయాలకు ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎన్ని గారడీ విద్యలు చేసినా, మాయమాటలు చెప్పినా ప్రజలు మోసపోరని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. వాస్తవంగా ఏం జరుగుతుందో దాని ప్రకారమే ఓట్లు వేస్తారని తెలిపారు.

## రీయింబర్స్‌మెంట్ అడిగితే విజిలెన్స్ తనిఖీలతో బెదిరించడం సరైన పద్ధతి కాదు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (అక్షర గళం):** రీయింబర్స్‌మెంట్ అడిగితే విజిలెన్స్ తనిఖీలతో బెదిరించడం సరైన పద్ధతి కాదని కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు కాలేజీలు బంద్‌లో భాగంగా తరగతులు నిలిపివేశాయి. వాటిలో భాగ్యరధి డిగ్రీ




కాలేజీ (చింతల్), రాయల్ డిగ్రీ కాలేజీ, క్యాపిటల్ డిగ్రీ కాలేజీ, వంటి విద్యాసంస్థలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో భాగ్యరధి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, రాయల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ రమేష్ బాబు, భాగ్యరధి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు నేటి నుండి నిరవధిక బంద్ ప్రారంభించాయి. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రైవేట్ కాలేజీల సంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ.10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం తక్షణం కనీసం 50% అంటే రూ.5,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగిలిన 50% మొత్తాన్ని మార్చి 31, 2026లోపు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి, వేలాది ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యారంగ భవిష్యత్తును రక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీల లెక్చరర్లు, నాన్-టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను పరిష్కరించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా , నవంబర్ 03, (అక్షర గళం):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (105) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ



ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుభీర్ మండలంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**ఆదిలాబాద్,నవంబరు3 (అక్షర గళం):** కుభీర్ మండల కేంద్రంలోని నాగేష్ జిన్నింగ్ మిల్లులో సోమవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి గజానన్, సీపీఓ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఫ్యాక్టరీలో తూకం యంత్రానికి, పత్తి తీసుకువచ్చిన ఎడ్ల బండికి పూజలు చేసిన అనంతరం తూకం వేశారు. పార్డి కే గ్రామానికి చెందిన సురేష్ అనే రైతును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏడీఎం గజానన్ మాట్లాడుతూ రైతులు తమ పత్తిని ఆరబెట్టుకుని 8 నుంచి 12 తేమ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. కపాస్ యాప్ ద్వారా విక్రయానికి సంబంధించిన స్లాట్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అధికారులతో వాదనకు దిగారు. ప్రతిరోజు వర్షం కురుస్తోందని ఎక్కడ ఆరబెట్టాలని, ఏ పత్తిని చూసినా కనీసం 18 నుంచి 20 తేమ వస్తుందని అధికారులు రైతులపై కనికరించాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న సీసీఐ సీపీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి తమకు అందిన నిబంధనల మేరకే పత్తిని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఎవరికీ వెసులుబాటు లేదని ఎలాంటి పరిస్థితుల్లోనైనా 8 నుంచి 12 మధ్యలో తేమ ఉండడంతో పాటు ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే సీసీఎల్ తూకం వేస్తామని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐకి పత్తిని తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్ శివరాజ్, భైంసా వ్యవసాయ శాఖ ఏడీఏ వీణ, ఏవో సారికారావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి జంగం రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోనె కళ్యాణ్, ఆత్మ చైర్మన్ సిద్ధం వార్ వివేక్, వ్యాపారులు రెడ్డి శెట్టి సంతోష్, ఆనంద్, పత్తి రైతులు పాల్గొన్నారు.

# సీఎం గారు.. ముందు జూబ్లీహిల్స్ ఎన్నిక ప్రచారాన్ని పక్కన పెట్టండి

- 12 శాతం కన్నా ఎక్కువ తేమ ఉంటే పత్తి కొంటలేరు
- ఆదిలాబాద్‌లో ఎంపీ, ఎమ్మెల్యే కూడా బీజేపీ వారే ఉన్నారు
- వారికి పత్తి రైతును ఆదుకునే బాధ్యత లేదా?
- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు
- వాళ్లు మాట్లాడితే కేంద్రం ఒప్పుకోదా?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**ఆదిలాబాద్,(అక్షర గళం):** పత్తి రైతుల బాధ చూస్తే కడుపు తరుక్కుపోతోంది. 12 శాతం కన్నా ఎక్కువ తేమ ఉంటే పత్తి కొంటలేరు. ఒక్క బండికి రైతులు రూ. 50 వేలు నష్టపోతున్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి. 20-25 శాతం తేమ ఉన్న సరే పత్తి కొనుగోలు చేయాలి.

ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కేంద్రానికి లేఖ రాసి పత్తి రైతులకు మేలు చేయాలి. తేమ ఉన్న, బూజు పట్టిన, మొలకెత్తిన సరే రైతుకు అన్యాయం చేయవద్దు. రాష్ట్రంలోని అన్ని చోట్ల పత్తి రైతు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ఆవేదనతో ఉన్నాడు. మార్కెట్ కు పత్తి తీసుకొస్తే 12 శాతం తేమ ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తామని చెబుతోంది. అసలు ఇక్కడ ఉన్న ప్రభుత్వానికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు మొంథా తుపాను వచ్చిన విషయం తెలియదా?

ఆదిలాబాద్‌లో ఎంపీ, ఎమ్మెల్యే కూడా బీజేపీ వారే ఉన్నారు. వారికి పత్తి రైతును ఆదుకునే బాధ్యత లేదా? పత్తి తేమ శాతం ఎక్కువ ఉన్న సరే కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాయాల్సిన అవసరం లేదా? ఈ విషయంలో మేము కలెక్టర్ గారితో మాట్లాడితే సీసీఐతో మాట్లాడాలని చెబుతారు. 12 నుంచి 20 శాతం తేమ ఉన్న సరే కొనుగోలు చేయండి అంటే రాష్ట్రం ప్రభుత్వం తో మాట్లాడమంటారు.

అంటే కేంద్రంలో అధికారంలోకి ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు రైతులంటే లెక్కలేదా? ఐతే బీఆర్ఎస్, లేదంటే జాగృతి లాంటి సంస్థలే రైతుల గురించి మాట్లాడాలా?

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ వాళ్లే రైతులకు మేలు చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారు కదా? ఆదిలాబాద్ పత్తి మార్కెట్ లో రైతులను చూస్తుంటే కళ్లలో నీళ్లు వస్తున్నాయి. కడుపు తరుక్కు పోతుంది. ఒక్కో బండికి రైతుకు 50 వేల నష్టంతో ప్రైవేట్ వాళ్లకు పత్తి అమ్ముకుంటు న్నారు. ముఖ్యమంత్రి గారు.. ముందు జూబ్లీహిల్స్ ఎన్నిక ప్రచారాన్ని పక్కన పెట్టండి. అక్కడ ఏ పార్టీ గెలిచిన ఒరిగేదీ ఏమీ లేదు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి పై సీఎం వెంటనే సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తున్నా. 20 నుంచి 25 శాతం తేమ ఉన్నా సరే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం తరఫున చెప్పండి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తేమ, బూజు, మొలకలు వచ్చిన సరే కొనుగోలు చేసింది. ఇప్పుడు అదే రూల్ కావాలె. ఏ ప్రభుత్వం ఉన్న సరే ఎలాంటి కండిషన్స్ లేకుండా కొనుగోలు చేయాలి. ఇక్కడ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు బీజేపీ పక్ష నేత కూడా. ఆయన ప్రధానికి, కేంద్రమంత్రి కి మాట్లాడి పత్తి రైతులకు మేలు చేయాలి. బీజేపీ నేతలు కనీసం ఒళ్లు నొప్పించుకుంట లేరు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. వాళ్లు మాట్లాడితే కేంద్రం ఒప్పుకోదా? రైతుల కోసం బీజేపీ నేతలు ఒళ్లు నొప్పించుకొని పని చేయాలి. ఈ సమస్య కొత్తది కాదు. తుపాను వచ్చిన సంగతి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులకు తెలియదా?

ఒక్కసారి రైతుల వద్దకు వస్తే గానీ మీకు వాళ్ల బాధ అర్థం కాదు. మార్కెట్ యార్డ్‌లో హామీలుగా ఉన్న 70 మంది ఆడబిడ్డలను తొలగించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఏడీతో మాట్లాడితే ప్రస్తుతానికి దాన్ని ఆపారు. వారి పొట్ట కొట్టవద్దని కలెక్టర్‌ని కోరుతున్నా. వారిని పనిలో కొనసాగించాలి.

# సర్కారు బడుల్లో 'అక్షయ పాత్ర' భోజనం!

- ముందుకు వచ్చిన ఫౌండేషన్
- కొడంగల్‌లో గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మాణం
- పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**హైదరాబాద్, (అక్షర గళం):** కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఉదయం అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిశారు. నవంబర్ 14వ తేదీన కొడంగల్‌లో నిర్మించతలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది.

గ్రీన్ ఫీల్డ్ కిచెన్‌లో వండిన భోజనాన్ని నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అఓయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి తీరుతాం

- ఎస్ఎల్‌బీసీ పూర్తయితే 30 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1 ప్రాంతంలో హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వేను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నాగర్ కర్నూల్,(అక్షర గళం):** ఈ సర్వే ద్వారా భూగర్భ స్థితిగతులు, రాతి నిర్మాణం, నీటి ప్రవాహాలను 800-1000 మీటర్ల లోతుల్లో ఆధునిక సాంకేతికతతో గుర్తించనున్నారు. రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన



శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టును మా ప్రభుత్వం తిరిగిచేపట్టి, ఎదురైన సాంకేతిక సవాళ్లను అధిగమిస్తూ ముందుకు వెళ్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేను అమెరికాకు వెళ్లి టన్నెల్ బోరింగ్ యంత్రాన్ని తెప్పించాను. గత ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకపోతే ఇదే పనులు చాలా కాలం క్రితం పూర్తయ్యేవి. ఎస్-ఎల్‌బీసీ పూర్తయితే 30 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందే అవకాశం ఉంది. దీనివల్ల విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గి ప్రభుత్వానికి భారీ ఆదా లభిస్తుంది. మూసి నది శుద్ధీకరణతో నల్లగొండకు శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్ ప్రాజెక్టులలో ఒకటి.ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ దీనిని పూర్తి చేయాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పం. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ చానెల్ ద్వారా అందుబాటులోకి తెస్తాం. పునరావాస ప్యాకేజీలను డిసెంబర్ 31 నాటికి పూర్తిచేస్తాం. భూములు కోల్పోయిన వారికి నష్టం జరగకుండా పూర్తి సహాయం అందిస్తాం అని మంత్రి అన్నారు.

# స్పీడ్ లాక్ బ్రేక్ చేస్తే.. ట్రిపుల్ పెనాల్టీ

- రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులు వద్దు
- రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసిలు, డీటీసీలు, ఇతర రవాణా శాఖ అధికారులు



**హైదరాబాద్, (అక్షర గళం):** రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఈరోజు జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ, ఇరుకు రోడ్డు డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. వాహనాల స్పీడ్ లాక్ ఎంత వరకు అమలవుతున్నాయి చూడాలి. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణా శాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్‌గా యాక్టివ్‌గా ఉండాలి. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు. నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణా శాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి. అందరూ ఎఫెక్టివ్ గా పని చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు.

ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి. రవాణా శాఖ లో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి.

డీటీసీ,ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులు వద్దు. కమర్షియల్ వాహనాలు , ప్రయాణికులను తరలించే వాహనాలు, మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి.

నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు అందులో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలి. స్కూల్ బస్ ఫిట్నెస్ , హైర్ బస్ ఫిట్నెస్ ,ట్రక్కులు ,టిప్పర్ లు లారీలు వాటి ఫిట్నెస్ ఫర్మిట్ లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలి.

# గోదావరి నదీతీరాన అద్భుతమైన అయ్యప్ప ఆలయం

- శబరిమలకు ఏమాత్రం తీసిపోకుండా మణికంఠుడికి నిత్యం ధూపదీప నైవేద్యాలు
- ఈ గుడిలోనూ ఇరుముడి సమర్పించవచ్చు. శబరిమల మాదిరే ఇక్కడ కూడా అనేక ఉపాలయాలు
- రాజమండ్రిలో శ్రీ ధర్మ శాస్తా ఆధ్యాత్మిక కేంద్రం

హరి హర పుత్రుడు అయ్యప్పస్వామి ఆలయమంటే అందరికి గుర్తొచ్చేది కేరళలోని శబరిమల. కానీ రాష్ట్రాలను దాటుకుంటూ అంత దూరం వెళ్లలేని భక్తుల కోసం పవిత్ర గోదావరి నదీతీరాన రాజమండ్రిలోనే ఒక అద్భుతమైన అయ్యప్ప ఆలయం ఒకటి ఉందని మీకు తెలుసా? ఈ ఆలయంలో శబరిమలకు ఏమాత్రం తీసిపోకుండా మణికంఠుడికి నిత్యం ధూపదీప నైవేద్యాలు, అనేక పూజలు అట్టహాసంగా నిర్వహిస్తారు.

రాజమండ్రిలోనే కాదు ఆంధ్రప్రదేశ్ అంతటా ఎంతో పాపులరైన ఈ గుడిని 2011 మార్చి 20న అప్పటి ఎమ్మెల్యే దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు గారు నిర్మించారు. ఆయన భక్తికి, స్ఫూర్తికి ఈ ఆలయం ప్రతీకగా చిరకాలం నిలిచిపోతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. స్థల సేకరణ నుంచి నిర్మాణ వ్యయ బాధ్యతల వరకు ఆయన మీదే వేసుకుని ఎంతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు.


అయ్యప్ప మాల ధరించే భక్తులు సహజంగా శబరిమలలో ఇరుముడి చెల్లిస్తారు. కానీ ఏపీలో ఉన్న ఈ గుడిలోనూ ఇరుముడి సమర్పించవచ్చు. శబరిమల మాదిరే ఇక్కడ కూడా అనేక ఉపాలయాల ఉన్నాయి. అందులో ప్రధానంగా గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సాయి బాబా, లక్ష్మీహయగ్రీవ స్వామి, మాలికాపుర అమ్మవారు, దక్షిణామూర్తి స్వామి, దత్తాత్రేయలాంటి వారి ఆలయాలు కూడా ఉన్నాయి.

ఈ గుడి నిర్మాతైన జక్కంపూడి రామ్మోహన్ రావు గారి



మరణాంతరం ఆయన కుటుంబీకులు ఆశయాన్ని కొనసాగిస్తూ ఎంతో మంది భక్తులకు సౌకర్యాలు సమకూర్చి దైవ దర్శనం కల్పిస్తున్నారు.

శ్రీ ధర్మ శాస్తా ఆధ్యాత్మిక కేంద్రంగా పిలవబడే ఈ ఆలయంలో నిత్యం మణికంఠుడి నామంతో మార్మోగుతుంది. అయ్యప్ప మాలా ధారులు ఇతర భక్తులు, చిన్ని స్వాములతో ఈ గుడి నిత్యం ఎంతో సందడిగా ఉంటుంది. ఆలయ నిర్మాణం కూడా దాదాపు శబరిమల పద్ధతిలోనే ఉంటుంది. ఒక్కసారి ఆలయ నిర్మాణాన్ని గమనిస్తే దివంగత



నేత జక్కంపూడి రామ్మోహన్ రావు గారి కృషి మనకు స్పష్టంగా కనిపిస్తుంది.

ఆ ప్రాంత ప్రజలంతా ఈ ఆలయాన్ని అక్కడ కొలువై ఉన్న అయ్యప్ప స్వామిని ఎంతో సెంటిమెంట్‌గా భావిస్తారని రామ్మోహన్ గారి కుమారుడు జక్కంపూడి రాజా తెలిపారు. ఆలయ నిర్వహణ వ్యయం రోజు రోజుకి పెరుగుతున్నా ఏనాడు వెనకడుగు వేయకుండా సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తులకు నిత్యఅన్నదానం చేస్తున్నామని ఆయన వివరించారు.

శబరిమల వెళ్లాలంటే వ్యయప్రయాసలతో పాటు ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. అక్కడి వరకు వెళ్లలేని స్వాముల కోసమే రాజమండ్రిలో ఈ ఆలయ నిర్మాణం జరగడం దైవానుగ్రహమే అనుకోవచ్చు. గుడి నిర్మాణానికి కోటప్పకొండ నుంచి శిలను



తీసుకువచ్చారని, ఇక్కడికి వచ్చే స్వాముల కోసం అన్ని ఏర్పాట్లు చేసి హిందూ సంప్రదాయాల ప్రకారం పూజలు జరిపిస్తామని జక్కంపూడి రాజా వెల్లడించారు. అంతే కాదు అయ్యప్ప స్వామి మూల విరాట్ విగ్రహాన్ని పంచలోహాలతో తయారు చేయించి ప్రతిష్ఠించడం కూడా మరో ప్రత్యేకత అని తెలిపారు.

ఓ పక్కన పుణ్యగోదావరి.. మరో వైపు అయ్యప్ప ఆలయం. ఉదయాన్నే స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు తన్మయంతో స్మరించుకోవడం చూడాలంటే ఒక్కసారైనా వెళ్లి ఈ గుడిని దర్శించుకోవాల్సిందే. ఎన్ని ఆటంకాలొచ్చినా జక్కంపూడి కుటంబీకులు మాత్రం స్వామి వారి సేవే ప్రధాన లక్ష్యంగా ఆలయ అభివృద్ధికి ఇతోధికంగా సాయం చేస్తున్నారు.

ఇంత అద్భుతమైన ఆలయాన్ని నిర్మించి ఇప్పటికీ దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న జక్కంపూడి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించాల్సిందేనని స్థానికులు చెప్తున్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం..

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం : దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి



**సంగారెడ్డి,(అక్షర గళం):** కొల్లూరు కాలనీని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ వంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటుకు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి ,చార్మినార్ ,హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు .అంతకుముందు తెల్లాపూర్ టు బి హెచ్ కే కాలనీలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి.ప్రావీణ్యలతో కలిసి పరిశీలించారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంలో టీచర్ నరకయాతన

- టిప్పర్ లోని కంకర మొత్తం బస్సులోకి..
- నడుములోతు కంకరలో ఇరుక్కున్న టీచర్
- జేసీబీతో వెలికి తీసి ఆసుపత్రికి తరలించిన రెస్క్యూ టీమ్

**చేవెళ్ల,(అక్షర గళం):** చేవెళ్ళ ఘోర ప్రమాదంలో పలువురు ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. టిప్పర్‌లోని కంకర మొత్తం బస్సులోని ప్రయాణికులపై పడింది. కంకరలో ఇరుక్కుని బయటకు రాలేక



ప్రయాణికులు ఆర్తనాదాలు చేయడం స్థానికులను కంటతడి పెట్టించింది. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబ సభ్యులు నిమ్స్‌కు తరలించారు.

కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది. ఆలస్యంగా రావడంతో వారు ఈ బస్సును అందుకోలేకపోయారు. వేరే బస్సులో బయలుదేరడంతో వారంతా ప్రమాదం తప్పించుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రోజుకి 15 మంది మృతి!

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ప్రమాదాల కారణంగా రోజుకు సగటున 15 మంది ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్ర ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. 2023లో రెండు రాష్ట్రాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులపై జరిగిన ప్రమాదాల్లో 5,500 మంది మరణించారని పేర్కొంది. దీనిలో 30 శాతం మరణాలు అతివేగం కారణంగానే జరుగుతున్నాయని తెలిపింది. ప్రమాదాల్లో దేశంలోనే తెలంగాణ ఏడో స్థానంలో ఉండటం గమనార్హం.

# సంపాదకీయం..

## జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాత్మకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు




ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో

గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నాయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

## చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

### తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం

### హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు

ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్'



ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు..?

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకులపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు.

కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు.

దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో





తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# బీహార్ పాఠాలు ఇసి నేర్చుకుందా?

బీహార్ తరువాత, ఎన్నికల కమిషన్ 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో నవంబర్ 4 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఎక్సర్‌సైజులో ఎన్నికలు త్వరలో జరగనున్న తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి కూడా ఉంది.

ఈ సంవత్సరం తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అసోంను ఇప్పుడు విస్మరించడం పెద్ద లోపం. ఈ జాబితాలో ఉన్న ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీపం, చత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. గతంలో ఆఖరి సారిగా 2002 2004 లోనే ఓటర్ల సర్వే జరగడంతో ఇప్పుడు ఈ ప్రక్రియను చేపట్టారు. ఇదివరకటి ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు అంతా ఇప్పటి జాబితాలో కూడా సాధ్యమైనంత వరకు ఉండేలా ఎన్నికల కమిషన్ అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తారని చెబుతున్నారు. జాబితాలో ఎవరి పేర్లయినా గల్లంతయితే ఆధార్‌తో సహా సూచించిన 12 ధ్రువీకరణ డాక్యుమెంట్లలో దేని ద్వారానైనా తిరిగి జాబితాలో నమోదు చేయించుకోవచ్చని ఎన్నికల కమిషన్ సూచిస్తోంది.


ఈ సర్వేకు సంబంధించిన మొదటి జాబితా నమూనా డిసెంబర్ 9న, తుది జాబితా ఫిబ్రవరి 7న ఎన్నికల కమిషన్ వెలువరిస్తుంది. అప్పటికీ బాధిత ఓటర్లు ఎవరైనా ఉంటే జిల్లా మెజిస్ట్రేట్‌లకు, రాష్ట్రాల ఎన్నికల ముఖ్య అధికారులకు అప్పీలు చేసుకోవచ్చు. ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న రెండోదశ ప్రక్రియ ఇది. మొదటిదశ బీహార్‌లో పూర్తయింది. బీహార్‌లో అనుభవమైన పాఠాల బట్టి తాము విధానాలను సవరించుకున్నామని ఎన్నికల కమిషన్ చెబుతోంది. ఓటర్ల జాబితా తయారీ అన్నది సమ్మిళిత ప్రక్రియగా ఉండాలి తప్ప ఓటర్లను మినహాయించేలా ఉండకూడదని సుప్రీం కోర్టు సూచించిన సూచనలను ఈసారి ఎన్నికల కమిషన్ ఎంతవరకు పాటిస్తుందో చూడాలి. బీహార్‌లో తరచుగా ఇతర ప్రాంతాలకు వలసలు, మృతి చెందిన ఓటర్లు, ఇతర తప్పుడు సమాచారం, ఇవన్నీ ఓటర్ల జాబితాల్లో గజిబిజిని సృష్టించినా, ఎన్నో లోపాలు ఉన్నాయని ముఖ్యంగా కాంగ్రెస్‌తో సహా విపక్షాలు ఎత్తి చూపినా, వాటిని సరిదిద్ది జాబితాలను సంసిద్ధం చేయడం తమ విజయంగా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. బీహార్‌లోని అనుభవం చెప్పిందేమంటే చాలా ఎక్కువ సంఖ్యలో ఓటర్లు తమ హక్కును కోల్పోయే రిస్కును తెచ్చిపెట్టిందని స్పష్టమైంది.

అక్కడ చాలా తక్కువ వ్యవధిలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టారు. ఒక నెల వివరాల సేకరణకు, మరో నెల అభ్యంత రాలు, వివాదాల స్వీకరణకు వినియోగించారు. ఇప్పుడు వచ్చిన చెప్పుకోదగిన మార్పు అభ్యంతరాలు విచారించడానికి, పరిశీలించడానికి దాదాపు 54 రోజులు అధికారికంగా గడువు ఇవ్వడం. బీహార్‌లో ఆదరాబాదరాగా జాబితాల సవరణ చేపట్టడం తుది జాబితాలో గణాంక క్రమ రాహిత్యాలను బయటపెట్టింది. సవరణ చేపట్టక ముందు లింగ నిష్పత్తి ప్రతి వెయ్యిమంది పురుషులకు 907 మంది మహిళలు ఉండగా, సవరణ చేపట్టిన తరువాత 892 మంది మహిళలుగా సంఖ్య పడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పురుషులు కన్నా మహిళలే ఓటింగ్‌లో పాలొన్నారు. కానీ ముఖ్యంగా 18 నుంచి 29 ఏళ్ల వయసు గ్రూపు వారు 'పెర్మనెంట్లీ షిఫ్టెడ్' కేటగిరి కింద మహిళా ఓటర్లు విచక్షణా రహితంగా జాబితాల నుంచి తొలగింపబడటం గమనార్హం.

తక్కువ రిజిస్ట్రేషన్‌తో పోలిస్తే అధిక మహిళా ఓటింగ్ సాధారణంగా పురుషుల వలసలను సూచిస్తుంది. సాధారణ నివాసులను తొలగించలేదని వలసవాదులను మాత్రమే తొలగించాలన్నదే తమ టార్గెట్ అని ఎన్నికల కమిషన్ చెబుతున్నప్పటికీ ఎక్కువ శాతం మహిళలు తొలగింపబడ్డారు. ఈ క్రమరాహిత్యాలు ఎన్నికల కమిషన్ విధానపరమైన చట్రంలో రూపొందినట్టు కనిపిస్తున్నాయి.

ధ్రువీకరణ ప్రాథమిక బాధ్యత బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు కాకుండా పౌరులు, పార్టీ ప్రతినిధులు అనవసరంగా భరించవలసి వచ్చింది. రాజకీయ పోటీగురించి ఎక్కువ ఆందోళన చెందుతున్న పార్టీల సభ్యులు అర్హత ఉన్న ఓటర్లందరినీ జాబితాలో చేర్చడం సమస్యాత్మకమే అని నిర్ధారించడం గమనార్హం. జాబితాలో గల్లంతయిన ఓటర్లు ఎవరైనా బూత్‌లెవెల్ ఏజెంట్ల ద్వారా నమోదు చేయించుకోవచ్చు. కానీ ఈ క్రమ రాహిత్యాలకు ఎన్నికల కమిషన్ స్పందించిన తీరు సరిగ్గా ఉండడం లేదు. సుప్రీం కోర్టు జోక్యం తరువాత ఎన్నికల కమిషన్ ఓటర్ల తొలగింపులో కారణాలను వివరిస్తూ సవరణలకు పూనుకుంది. సవరించిన నమూనా ఇప్పుడు విస్తృతంగా ప్రతిబింబించ బడుతోంది.

బూత్ స్థాయి అధికారులు ఇప్పుడు మూడు సార్లు ఇంటింటా పరిశీలించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించడం




స్వాగతించదగింది. అయితే తాత్కాలిక వలసవాదులు చట్ట ప్రకారం సాధారణ నివాసిగా ఉన్నప్పటికీ ఇంటింటా సర్వే చేసే సమయంలో ఎవరైతే గైరుహాజరవుతారో వారికి ఓటరు జాబితాలో చోటు లేకుండా పోయే వీలుంటుంది. అయితే ఈ పరిస్థితిని నివారించడానికి అలాంటి ఓటర్లు ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ ఫారంను నింపే వీలు కల్పించినట్టు ఎన్నికల కమిషన్ సూచిస్తున్నా అది సరిపోదు. ఈ నిబంధన డిజిటల్ అంతరాన్ని, అక్షరాస్యత సవాళ్లను విస్మరిస్తోంది. ఎన్యూమరేషన్ సమయంలో బూత్‌స్థాయి అధికారులకు సహకరించేందుకు ప్రత్యక్షంగా హాజరు కాని ఓటర్లపై అనవసర భారాన్ని మోపుతోంది. ఈ కసరత్తు భారత దేశ ఎన్నికల ప్రజాస్వామ్య సమగ్రతను ప్రభావితం చేసేలా పౌర సమాజంపైన, మీడియాపైన, పార్టీలపైన తీవ్రమైన నిఘా పాత్రను స్వీకరించే బాధ్యతను ప్రస్ఫుటం చేస్తోంది.

# అమెరికా అణ్వాస్త్ర ప్రయోగాలు

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు



'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# షాద్ నగర్ సాంఘిక సంక్షేమ శాఖ కాలేజిని ఆకస్మికంగా సందర్శించిన చిన్నారెడ్డి

- కాలేజీ దుస్థితి, ప్రిన్సిపాల్ వ్యవహారంపై సీఎంకు త్వరలో నివేదిక అందిస్తా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన చిన్నారెడ్డి



షాద్ నగర్,నవంబరు3 (అక్షర గళం): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల స్థితిగతులపై, ప్రిన్సిపాల్ వ్యవహారంపై సమగ్రంగా నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి త్వరలోనే అందించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి తెలిపారు. సోమవారం షాద్ నగర్‌లోని నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ కాలేజిని చిన్నారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ప్రిన్సిపాల్ వైఖరిని నిరసిస్తూ నిన్న 400 మంది విద్యార్థినిలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో చిన్నారెడ్డి గురుకుల కాలేజీని సందర్శించారు.



విద్యార్థినుల పట్ల కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ ప్రవర్తించిన తీరును, ఇతర వివరాలు సిబ్బంది, విద్యార్థినులను చిన్నారెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కాలేజీలో విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ ప్రాంగణం అంతా కలియ తిరిగారు. వాష్ రూమ్స్, తరగతి గదులు అధ్వన్నంగా ఉన్న విషయాన్ని, ఇతర సమస్యలు సీఎంకు ఇచ్చే నివేదికలో ప్రస్తావిస్తానని చిన్నారెడ్డి తెలిపారు.

# రైతులు కన్నీరు పెడుతుంటే సల్మాన్‌ఖాన్‌తో రేవంత్ ఫొటో సెషనా?

- తెలంగాణ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా,నవంబరు3 (అక్షర గళం): రాష్ట్రంలో తుఫాన్‌తో 5 లక్షల ఎకరాల్లో, 3 లక్షల మంది రైతులకు నష్టం. రైతులు కన్నీరు కార్చుతుంటే ముఖ్యమంత్రి ముంబై లో సల్మాన్ ఖాన్‌తో ఫోటోలు దిగటం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. రైతులకు నష్ట పరిహారం రాలేదు. ఎకరాకు 10 వేలు నష్టపరిహారం ఇస్తా అని ఇవ్వలేదు. జూబ్లీ హిల్స్ ఎన్నికల నేపథ్యంలో ఎకరాకు 10 వేలు ఇస్తా అంటున్నారు

మొన్న జరిగిన మే నెలలో 55 వేల ఎకరాల్లో పంట నష్టం, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టం. ఇప్పుడు తుఫాను తో చాలా నష్టం జరిగింది. గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, పంట నష్టంకు 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి ఎందుకు ఇవ్వటం లేదు.

ఎకరాకు రైతుకు పెట్టుబడి 30 వేలు అవుతుంది. కనీసం పెట్టుబడి నష్టం జరగవద్దు అంటే 30 వేలు పరిహారం ఇవ్వాలి. కేంద్రం ఇచ్చే పంట భీమాలో రాష్ట్రం భాగస్వాములు కావటం లేదు. పంట నష్టం, సబ్సిడీ, బోనస్ ఇవ్వటం లేదు. రుణ మాఫీ అందరికీ ఇవ్వలేదు.

# కాంగ్రెస్, బీజేపీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్

- ప్రాణహిత-చెవేళ్లను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం గా వాడుకుంది
- కాల్వలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపింది
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- చనాకా కొరాటా ప్రాజెక్ట్ సందర్శన

ఆదిలాబాద్ జిల్లా, నవంబరు3 (అక్షర గళం) చనాకా కొరటా ప్రాజెక్ట్ 90 శాతం పూర్తైంది. 10 శాతం పనులు కూడా కాంగ్రెస్ చేయటం లేదు. బీఆర్ఎస్ చేసిన ప్రాజెక్ట్ అని పక్కన పెడుతూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. ప్రాణహిత-చేవెళ్ల రీ డిజైన్ లో భాగంగానే ఆదిలాబాద్ లో పలు ప్రాజెక్ట్ లు చేపట్టాం . బీఆర్ఎస్ హయాంలో 2 వేల కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన మంచిని మంచి.. చెడును చెడు అంట. పత్తి రైతుల సమస్య, చనాకా కొరటా అంశాలపై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదు?

కాంగ్రెస్, బీజేపీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది. మనం ఇప్పుడు కొరాటా గ్రామంలో మనం ఉన్నాం. ఆదిలాబాద్ జిల్లాలోని రైతులకు 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు ఈ ప్రాజెక్ట్ కడతామని నాలుగు దశాబ్దాలు కాలయాపన చేశారు. కాంగ్రెస్, టీడీపీ లు ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పి ఓట్లు దండుకున్నాయి. కానీ బీఆర్ఎస్ వచ్చాక చనఖా, కొరాటా ప్రాజెక్ట్ ను 90 శాతం పూర్తి చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ ఆపరేషన్స్ కూడా జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. కాంగ్రెస్ రైతుల విషయంలో చిత్తశుద్ధితో ఉండి ఉంటే కనీసం ఏటా 10 వేల ఎకరాలకైనా నీళ్లు వచ్చేవి.

ప్రాజెక్ట్ కు సంబంధించి గతేడాది 72 కోట్లు, ఈ ఏడాది రూ. 179 కోట్లు బడ్జెట్ లో పెట్టారు. కానీ ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. బడ్జెట్ లో పెట్టి రైతులను మభ్య పెట్టటం దేనికని అడుగుతున్నా? 90 శాతం పూర్తైన ప్రాజెక్ట్ ను మరో పది శాతం పూర్తి చేయలేరా? ప్రాజెక్ట్ కోసం తీసిన కాల్వల్లో ఓవర్ ఫ్లో అయి పంటలు పాడవుతున్న పరిస్థితి ఉంది. కొరటా గ్రామంలో నిర్వాసితులు 213 మంది ఉన్నారు. వాళ్లకు పరిహారం ఇవ్వాల్సి ఉంది.

కాంగ్రెస్ ప్రయత్నం వచ్చాక కనీసం వాళ్లకు పరిహారం ఇచ్చే పని కూడా చేయలే. మహారాష్ట్ర వైపు ఉన్న చనాఖా గ్రామంలో 1500 ఎకరాల భూ సేకరణ మిగిలి ఉంది. ఇక్కడ ఉన్నది బీజేపీ ఎమ్మెల్యే, మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉంది. ఆయన ఎందుకు అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి భూ సేకరణ చేయించటం లేదు?మహారాష్ట్ర వైపు రిటైనింగ్ వాల్ కట్టారు. మన వైపు కూడా కట్టాలని రైతులు కోరుతున్నారు.

ఈ ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిరనసగా ఇక్కడే మేము వంటలు చేసుకున్నాం. ప్రాణహిత- చేవేళ్ల రీ డిజైన్ చేసుకున్నందుకే ఆదిలాబాద్ కు నీళ్ల కోసం చనఖా-కొరటా ప్రాజెక్ట్ డిజైన్



చేశారు. ఇందుకోసం బీఆర్ఎస్ ప్రభుత్వమే రూ. 2 వేల కోట్లు మంజూరు చేసింది. బీఆర్ఎస్‌లో ప్రభుత్వంలో జరిగిన మంచిని మంచి...చెడును చెడు అని చెబుతా. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏనుగు ఎల్లింది. తోక చిక్కింది. వీళ్లు బడ్జెట్ లో పెట్టిన రూ. 179 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. అది కూడా చేయకుండా కాంగ్రెస్ మహాపాపానికి ఒడిగట్టింది. దీనిపై బీజేపీ వాళ్లు ఎందుకు మాట్లాడటం లేదు? ఈ జిల్లాలో పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే బీజేపీ పక్ష నేత కూడా. రాష్ట్రంలో అన్ని అంశాలపై మాట్లాడాల్సిన ఆయన ఎందుకు ఈ ప్రాజెక్ట్ కోసం మాట్లాడటం లేదు.

పత్తి రైతుల సమస్యలపై, చనాకా కొరటా ప్రాజెక్ట్ పై ఆయన మౌనం దేనికి? అసలు ఈ ప్రాజెక్ట్ వద్దకు పాయల్ శంకర్ గారు ఎందుకు రాలేదు? గతంలో ప్రాణహిత-చేవెళ్లను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం గా వాడుకుంది. కాల్వలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపింది.

# కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఖట్టర్‌తో ఎం.వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భేటీ

ఢిల్లీ: బీదర్ – మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ వల్ల నష్టపోతున్న తమకు న్యాయం చేయాల్సిందిగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన రైతులు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను విజ్ఞప్తి చేశారు.

బీదర్ – మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల కారణంగా తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది, దీన్ని నివారించి జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలంటూ మంత్రిని కోరారు.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామా రావు సూచన మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ల ఆధ్వర్యాన బాధిత రైతులు పలువురు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ లో సోమవారం మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 765KV బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు వల్ల తమకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,పిప్పల వెంకటేష్,కడారి రామకృష్ణ,గూడూరు పెంటారెడ్డి, గూద పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు మంత్రి ఖట్టర్ కు వివరించారు.



ఈ గ్రిడ్ ఏర్పాటు కారణంగా రైతులకు కష్టం కలగకుండా, నష్టం జరుగకుండా చూడాలని, వారికి న్యాయం చేయాల్సిందిగా ఎంపీ రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు కేంద్ర మంత్రి ఖట్టర్ ను కోరారు. రవిచంద్ర, జైపాల్ యాదవ్, రైతులు తన దృష్టికి తెచ్చిన విషయాలను సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఉన్నతాధికారులతో సమీక్షిస్తానని బదులిచ్చారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఖట్టర్‌ను శాలువాతో సత్కరించారు.

# లక్ష్యం 120 జీసీసీలు... 1.2 లక్షల ఉద్యోగాలు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్, నవంబరు3 (అక్షర గళం): హైదరాబాద్ ప్రస్తుతం విశ్వసనీయత, సమగ్రత, ఇన్నోవేషన్‌కు చిరునామాగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ తమ 'గ్లోబల్ వ్యాల్యూ సెంటర్(జీవీసీ)' ను ప్రారంభించేందుకు హైదరాబాద్‌ను ఎంచు కోవడం ఈ నగర సామర్థ్యానికి నిదర్శనమన్నారు. వాన్‌గార్డ్ ప్రపంచవ్యాప్తంగా 6.4 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోందని, అలాంటి సంస్థ మన దగ్గర కార్యకలాపాలు ప్రారంభించడం మనకు గర్వకారణమన్నారు.

ప్రపంచ ఆర్థిక, సాంకేతిక పటంలో "తెలంగాణ" బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం



అవుతుందన్నారు. ప్రస్తుతం వరల్డ్ టాప్ - 7 అస్సెట్ మేనేజ్మెంట్ కంపెనీలు హైదరాబాద్ లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కంపెనీలు 30 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తున్నాయని వివరించారు. వచ్చే ఏడాదిలో 120 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను ప్రారంభించి... 1.2 కొత్తగా 1.2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఉద్యోగాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతకు స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ లో అత్యుత్తమ నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు.

ఈ కొత్త జీవీసీ ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్, క్లౌడ్ మోడర్నైజేషన్, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీకి ఒక హబ్‌గా సేవలు అందిస్తుందన్నారు. ఇది వాన్‌గార్డ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌లో నూతన ఆవిష్కరణలకు మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. వాన్ గార్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పట్టి "రైజింగ్ తెలంగాణ"లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.




# జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం

- బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే
- ఈ చేరికలతో బీఆర్ఎస్ రాబోతున్నట్లు ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోంది

హైదరాబాద్,నవంబరు3 (అక్షర గళం): రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టుపట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేసిన రేవంత్ సర్కార్.. పథకాలన్నీంటిని బంద్ చేసిందని ఫైరయ్యారు.

మహిళలకు రూ.4వేలు, యువతులకు రూ.2500, స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి ఏడు వందల రోజులైనా ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు మెడలో చైన్ కూడా లాగేస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు కేటీఆర్. ఇప్పుడు వరుసగా జరుగుతున్న చేరికల కార్యక్రమంతో..రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. మరో 500 రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకొని రాష్ట్రాన్ని



బాగుచేసుకుందామని చెప్పారు.

ఇక.. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు కేటీఆర్. బీఆర్ఎస్ తరఫున బరిలోకి దిగిన మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోపినాథ్‌ను తలుచుకొని మాగంటి సునీత కన్నీళు పెట్టుకుంటే.. దాన్ని కూడా డ్రామా అంటూ కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డ ఆయన.. అలాంటి కాంగ్రెస్‌కు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు

హైదరాబాద్, నవంబరు3 (అక్షర గళం):

జూబ్లీహిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్, కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్‌లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం..జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలామంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్



యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- ప్రజల ప్రాణాలు కాపాడాలి
- ?ప్రజల దగ్గర టాక్స్ వసూలు చేయడమే కాదు
- ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- చేవెళ్ల మండలం, మీర్జగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్,నవంబరు3 (అక్షర గళం): వెస్ట్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ట్రాఫిక్ కూడా బాగా పెరుగుతుంది. చేవెళ్ల దగ్గర ఆర్టీసీ బస్సు కంకర టిప్పర్ గుద్దుకొని 19 మంది చనిపోవడం అత్యంత బాధాకరం. అందరినీ కలచివేసే ఘటన. ఈ రోడ్డు 2015-16 లోనే నేషనల్ హైవేగా అభివృద్ధి చెందాల్సి ఉండే. కేసులు వేయడం ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పనులు జరగలేదు. దీనివల్ల సామాన్య ప్రజలు బలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తక్షణమే పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల దగ్గర టాక్స్ వసూలు చేయడమే



కాదు. పదే పదే ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ మధ్య రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మొన్న రాజస్థాన్, నిన్న కర్నూల్, ఇవాళ చేవెళ్ళ. ఇంత టెక్నాలజీ వచ్చాక కూడా ఇలా చనిపోవడం సభ్య సమాజం తల దించు కునే పరిస్థితి. నిర్లక్ష్యం వహించకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని రహదారులపై సమీక్ష నిర్వహించి తక్షణమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నాను.

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం




## మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.



## శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ

తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానున్న సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు మీకోసం..





'శివ' సినిమాలో నటించిన నాగార్జున, రఘువరన్, అమల ఇలా ఓ నలుగురైదుగురు మినహాయిస్తే, అందరూ కొత్తవారు. ఇందులోని ఓ పాత్ర కోసం విలక్షణ నటుడు మోహన్‌బాబు పేరును చిత్ర బృందం పరిశీలించింది. అటు దర్శకత్వశాఖతో పాటు, ఇతర టెక్నీషియన్స్ కూడా అప్పుడే ఇండస్ట్రీకి వచ్చారు. ఈ సినిమా కథా చర్చలు జరుగుతుండగా, రఘువరన్ దగ్గర రౌడీగా పనిచేసే గణేశ్ పాత్రకు ఎవరిని తీసుకోవాలా?అని చర్చిస్తుండగా, నిర్మాత అక్కినేని వెంకట్ మోహన్‌బాబు పేరును సూచించారు. హీరోకు వార్నింగ్ ఇచ్చే స్థాయి ఉండాలంటే అందరికీ తెలిసిన నటుడు అయితే బాగుంటుందని సలహా ఇచ్చారు. పైగా అప్పటికే ఆయన ప్రతినాయకుడిగా పలు పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయనతో తనకున్న పరిచయంతో సులభంగా ఒప్పిస్తానని కూడా చెప్పారు. అయితే, ఇందుకు రాంగోపాల్‌వర్మ ససేమిరా అన్నారు. ఆ పాత్రలో మోహన్‌బాబును పెట్టుకుంటే ఆ సీన్ ఎఫెక్ట్‌వ్‌గా ఉండదని అన్నారట. అందుకు కారణం కూడా వర్మ చెప్పారు. 'తెలుగు ప్రేక్షకులకు మోహన్‌బాబు సుపరిచితులు. ఆయన నటన, డైలాగ్ డిక్షన్ ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి వ్యక్తి 'శివ' పాత్రకు వార్నింగ్ ఇస్తుంటే, ఆ పాత్రలో ప్రేక్షకుడికి మోహన్‌బాబు కనపడతారు తప్ప, కరుడుగట్టిన రౌడీ కనిపించదని వర్మ అన్నారట. దీంతో ఆ పాత్రలో విశ్వనాథ్ అనే నటుడుని తీసుకున్నారు. ఇక 'శివ'లో ఎలాంటి డూప్ లేకుండా నాగార్జున ఒక స్టంట్ చేశారు. లారీని పట్టుకుని సైకిల్‌పై వెళ్లడం. తనని చంపడానికి వచ్చిన రౌడీల నుంచి తప్పించుకునే క్రమంలో పాపను సైకిల్‌పై ఎక్కించుకుని నాగార్జున వెళ్తుంటారు. అప్పట్లో అది అంత డేంజరస్ షాట్ అని వర్మకు అనిపించలేదట. సైకిళ్లపై వెళ్లేవాళ్లు చాలా మంది లారీ చైన్‌లు, బస్సులను పట్టుకుని వెళ్లడం గమనించిన ఆయన అలాంటి సన్నివేశాన్నే ఇందులోనూ తీశారు. నాగార్జున కూడా ఎలాంటి భయం లేకుండా ఆ షాట్ చేశారు. ఇక క్లైమాక్స్‌లో భవంతిపై జరిగే ఫైట్ సీన్‌లో గాలి ఎఫెక్ట్ కోసం పెద్ద ప్రొఫెల్లర్‌ను మోసుకుంటూ పది అంతస్తులు ఎక్కింది చిత్ర బృందం. ఈ ÷ట్ సీక్వెన్స్‌లో నాగార్జున, రఘువరన్ ఒకరి మెడను మరొకరు నొక్కుకుంటూ కనిపిస్తారు. ఈ సన్నివేశం తీసే సమయానికి రఘువరన్‌కు డేట్స్ కుదరలేదు. దీంతో నాగార్జున కనిపించే సీన్‌లో డూప్‌ను పెట్టి, హైదరాబాద్‌లో షూట్ చేయగా, రఘువరన్ కనిపించే సీన్‌ను చెన్నైలో తీశారు.

## అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న

### - నటుడు పరేశ్ రావెల్ వెల్లడి

నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు.

నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన






అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.

## చిరంజీవి ఎనర్జీ వీర లెవల్

### మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్

జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు. ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించు కుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాలని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్చర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను.

అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్ట్‌లు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందు 'వంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. ఆ రెండూ సూపర్ హిట్ అయ్యాయి. సుకుమార్ నాకు సోదరుడితో సమానం అని వెల్లడించారు.




## మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించుకుంది. చిరుతో పాటు ÷టైర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ లక్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.



## నానికి తల్లిగా సోనాలి కులకర్ణి





సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక

పాత్రలు పోషించారు. ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154